డీసీపీని కలిసిన బెటాలియన్ కమాండెంట్

హాజీపూర్, జూలై 3 : మంచిర్యాల డీసీపీ బాస్కర్‌ను తన కారాయలయంలో మండ లంలోని గుడిపేట 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ జమీల్ బాషా బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందించారు. ఆయన వెంట అసిస్టెంట్ కమాండెంట్ కాళి దాసు, ఆర్ఐ కుమార స్వామి ఉన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

నస్పూర్, జూలై 3 : నీట్ పరీక్ష పేపర్ లీకేజీ విషయంలో ప్రధాని మోదీ స్పందిం చకపోవడాన్ని నిరసిస్తూ గురువారం విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చిట్లు ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. అనంతరం బంద్ కరపత్రాలను విడుదల చేశారు. విద్యార్థి నాయకులు ప్రవీణ్‌కుమా ర్, శ్రీకాంత్, ఆదర్శ్, శివ, వెంకటేశ్, చరణ్, అభినవ్, సిరాజ్, సిద్ధార్థ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

లక్షెట్టిపేట, జూలై 3 : పట్టణంలోని గాంధీ చౌక్‌లో బుధవారం లక్షెట్టిపేట సీఐ నరేం దర్, ఎస్సై చంద్రకుమార్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేసారు. సుమారు 40 వా హనాలకు జరిమానా విధించారు.

కేసు నమోదు

మంచిర్యాల అర్బన్, జూలై 3 : జైపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన బొమ్మగాని సాయిచందర్ గౌడ్, శంకర్ గౌడ్ అనే ఇద్దరి వ్యక్తులపై నూతన చట్టాల ప్రకారం మంచిర్యాల మహిళ పోలీస్ స్టేషన్లో వేదింపుల కేసు నమోదైనట్లు స్టేషన్ ఎస్ఐ పీ.రాజయ్య బుధవారం తెలిపారు. సాయి చందర్ గౌడ్ భార్య రమ తన భర్త సాయి చందర్‌తో పాటు తన భర్తకు బాబాయ్ అయిన శంకర్ గౌడ్‌లు గత కొంతకాలంగా అదనపు కట్నం కోసం తనను వేదిస్తున్నా రంటూ ఫిర్యాదు ఇచ్చినట్లు, ఈ మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రజలకు సేవ చేయడం అదృష్టం

జన్నారం, జూలై 3 : ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పెర్కొన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని అటవి శాఖ కమ్యూనిటి హాల్‌లో మండల ప్రజా పరిషత్ పాలకవర్గ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమా వేశకు హజరై ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ,కోఅప్షన్ సభ్యు డు మున్వర్‌అలీఖాన్, ఎంపీటీ సభ్యులకు శాలువలు కప్పి సత్కరించి అనంతరుం మాట్లాడారు. అంతకముందు కామన్‌పెల్లి గ్రామంలో రూ 3లక్షల నిదులతో నిర్మించిన కమ్యూనిటి హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంబిం చారు.ఈకార్యక్రమం ఎంపీడీవో శశికళ, ఎంఇవో విజయ్‌కుమార్,వైస్ ఎంపీపీ సుతారి వినయ్, మహ్మద్ రియాజోద్దిన్, హరణి, శ్రీవాని,సులువ జనార్ధన్, ఫజల్ ఖాన్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

బెల్లంపల్లి: 91827 77671, 91827 77677



వైస్ఎంపీపీని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కౌటాల : ఎంపీపీ విశ్వనాథ్‌ను సన్మానిస్తున్న డీఆర్డీవో సురేందర్, డీఎల్‌పీవో కమర్ హుస్సేన్

ప్రజా సేవకు విరమణ ఉండదు

- మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు
- ప్రజాప్రతినిధులకు సన్మానం

దండేపల్లి, జూలై 3 : ప్రజాజీవితంలో పదవికి విర మణ ఉంటుంది..కానీ ప్రజాసేవకు విరమణ ఉండదు అని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. బుధవా రం పద్మశాలి భవన్‌లో పదవి కాలం ముగియనున్న వైస్ ఎంపీపీ అనిల్‌ను ఘనంగా సన్మానించి అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకుడు అనే వాడు నిత్యం ప్రజల్లోనే ఉండాలని ఆయన సూచించారు. నిత్యం ప్రజలతో సత్సంబం ధాలు పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీని వాస్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

దండేపల్లి, జూలై 3 : పదవికాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగారాణి, ఎంపీటీసీలను స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఘనంగా సన్మానించారు. వారు చేసిన సేవ లను కొనియాడారు.మండల పరిషత్ సిబ్బందితో పాటు, ఐకేపీ, ఈజీఎస్ శాఖల అధికారులు సత్కరించి మెమోంటోలు అందజేశారు. మండలంలో 14మంది ఎంపీటీసీ సభ్యులకు గాను సన్మాన కార్యక్రమానికి ఎంపీపీతో పాటు నలుగురు ఎంపీటీసీ సభ్యులు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన 9 మంది సభ్యులు హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. ఇందులో 6గురు కాంగ్రేస్ ఎంపీటీసీ సభ్యులు కాగా, ఇద్దరు బీఆ ర్ఎస్, ఒకరు బీజేపీకి చెందిన సభ్యులు ఉన్నారు. అలాగే ఇటీవల మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన దాసరి ప్రేంచంద్‌ను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో ప్రసాద్, జీపీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

నెన్నెల, జూలై 3 : ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు వారి హాయంలో చేసిన అభివృద్ధితోనే గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ రమాదేవి అన్నారు. నెన్నెల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా ప్రతినిధిల ఆత్మీయ సన్మాన కార్య క్రమంలో మాట్లాడారు. ప్రజా ప్రతినిధులను ఎంపీ డీఓ దేవేందర్, తహసీల్దార్ రమేష్, నోడల్ అధికారి ప్రకాష్ రావ్, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్యామల, మండల ఉపాధ్యక్షురాలు సుమలత, ఎంపీటీసీలు తిరుపతి, హరీశ్ గౌడ్, శిరీష, కమల పాల్గొన్నారు.

కాసిపేట, జూలై 3 : మండల పరిషత్ కార్యాల యంలో మండల పరిషత్ అత్యవసర సమావేశం నిర్వహించి మండల సభ్యులు ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవికాలం ముగిసిన సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. ఎంపీపీపీ రొడ్డ లక్ష్మీ, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ పూస్కూవి విక్రంరావు, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, అక్కెపల్లి లక్ష్మీ, అట్టెపల్లి సుమలత, పర్వతి మల్లేశ్, మేరుగు పద్మ, భీంరావు, చంద్రమోళి, కోఆప్షన్ సిరా జ్‌ఖాన్‌లకు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపి కలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, సహకార వైర్మన్ నీలా రాంచందర్, ఎంపీవో నాగరాజు పాల్గొన్నారు.

జైపూర్, జూలై 3 : జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో మండల పరిషత్ కార్యలయ సిబ్బందితో పాటు ఎంపీడీవో సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా పరి షత్ అధ్యక్షురాలు నల్లాల భాగ్యలక్ష్మి ముఖ్య అథితిగా హజరయ్యారు. వీరందరికి ఎంపీడీవో సత్యనారాయ ణతో పాటు కార్యాలయ సిబ్బంది పూలమాలలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ సబ్యురాలు మేడి సునిత, ఎంపీపీ రమా దేవి, వైస్ ఎంపీపీ పెద్దపల్లి రమేష్, కోఆప్షన్ జైనుద్దీన్ లతో పాటు వివిధ గ్రామాల ఎంపీటీసీలు ఉన్నారు.

సిర్పూర్(టీ), జూలై 3 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీ టీసీల పదవీకాలం ముగుస్తుండడంతో బుధవారం ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులకు ఎంపీడీవో సత్యనారా యణ, ఏపివో చంద్రయ్య, మరియు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శాలు వ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సుహేల్ అహ్మద్, తుకారం, మంగీలాల్, ఎల్ములే సరిత, కారం శైలజ, తాహేరాబెగం, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, జూలై 3 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం ఐదు సంవత్సరాలు పూర్త అయిన సందర్భంగా ఎంపీడీవో కోట ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం అభి నందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులను శాలువాతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. వారు ఐదేళ్లు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ కోట ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మస్కుర్ అలీ, మండల నోడల్ అధికారి జయరాజ్, ఎంపీపీ డుబ్బుల నానయ్య, జడ్పీటీసీ డుబ్బుల శ్రీదే వి, ఎంపీటీసీలు మనోజిత్ మండల్, జాబరి రాజన్న, ధన్‌రాజ్, రోజా,సుశీల, కల్పన,కోఆప్షన్ సభ్యుడు నాజీమ్ హుస్సేన్, ఏపీఓ గోవర్దన్ సింగ్, ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

చెన్నూర్ రూరల్, జూలై 2 : చెన్నూర్ ఎంపీపీ మంత్రి, జెడ్పీటీసీ మోతె తిరుపతి, వైస్ ఎంపీపీ వెన్న పురెడ్డి బాపు రెడ్డి బుధవారం పదివి విరమణ చేప ట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కో లు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యా లయ సిబ్బందితో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు పాల్గొని పదవి విరమణ పొందుతున్న వాళ్లను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఈజీఎస్ ఏపీవో గంగా భవాణీ, ఎంపీవో బీరయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

కౌటాల, జూలై 3 : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు ఆదర్శంగ మండలంగా కౌటాల ఉందనడా నికి ఎలాంటి సందేహం లేదని డీఆర్డీవో సురేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జగ దాంబ ఫంక్షన్ హాలులో కౌటాల మండల ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాల అభి వృద్ధిలో ఎంపీటీసీలు చాలా బాగా పనిచేసారు. 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కౌటాల మండల ఎంపీపీ, ఎంపిటిసిలు, జడ్పీటిసీలకు తన వంతు అభినందనలు తెలిపారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటిసి, ఎంపిటిసి, కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సిద్దల దేవయ్య, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య, డిఎల్‌పిఓ ఖమర్ హుస్సేన్, ఎంపిడిఓ అబ్దుల్ నస్రుల్ల ఖాన్ పాల్గొన్నారు..

కన్నెపల్లి, జూలై 3 : భీమిని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం పూర్తి కావడంతో ఎంపీపీవో గంగామో హన్, అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. అలాగే భీమిని మండలం నుంచి మందమ ర్రికి బదిలీ అయిన ఎంపీవో సప్టర్‌అలీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యద ర్శులు,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టిపేట,జూలై 3: లక్షెట్టిపేట మండల సర్వసభ్య సమావేశం బుధవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపీపీ అన్నం మంగ అధ్యక్షన సాదాసీదాగా సాగింది. ఇప్పటి వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులను ఎంపీటీ సీలు, అదే విధంగా గ్రామ స్థాయి అధికారులు సభలో చర్చించారు. ఎంపీటీసీల పదవి కాలం ముగియడం తో ఇదే చివరి సమావేశం అయ్యింది. జడ్పీటీసీ ముత్తె సత్తయ్యతో పాటు ఎంపీపీ, ఎంపీటీసీలను ఎంపీడీవో సరోజ శాలువా పూల మాలలతో సత్కరించారు. ఈకా ర్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, ఎంఈవో రవీందర్, ఎవో ప్రభాకర్ పాల్గొన్నారు.

కెరమెరి, జూలై 3 : మండలంలో ప్రజా ప్రతినిధుల పదవికాలం పూర్తి కావడంతో గ్రామాలో నెలకొన్న సమస్యలను పరి ష్కరించే బాధ్యత పంచాయతీ కార్యదర్శు లపైనే ఉంటుందని ఎంపీపీ పెందోర్ మోతీ రాం, వైస్ ఎంపీపీ అబూల్ కలాం అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సన్మాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, వైస్ ఎంపీపీలను శాలువతో సన్మానించారు.

జైనూర్, జూలై 3 : ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ పదోన్నతులు బదిలీలు సహజమని జైనూర్ ఏటిడిఓ పురుషోత్తం అన్నారు. మండలంలోని మార్ల వాయి ఆశ్రమో న్నత పాఠశాలలో పనిచేస్తున్న కుక్ మెన్ గా కినక అనసూయ విరమణ పొందడంతో బుధవారం ఆమెకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏటీడీవో పురు షోత్తం తో పాటు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేబీసీ నారాయణ, సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన అనసూయకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

గొల్ల కురుమల సమస్యల పరిష్కారానికి కృషి

మందమర్రి, జూలై 3: జిల్లాలోని గొల్ల కురుమల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ ఈర్ల శంకర్ అన్నారు. పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన శంకర్‌ను బుధవారం కలెక్టరేట్‌లోని చాంబర్‌లో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం, పలువురు నాయకులు కలిసి పూలమాల, శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగొండ మధు, ఉపాధ్యక్షుడు వేనంక కుమార్, కోరె రంజిత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసుగుల భీరయ్య, జిల్లా యువత అధ్యక్షుడు వేనంక శ్రీనివాస్, నాయకులు కుమార్, కాలి సుధాకర్, మందమర్రి మండల అధ్యక్షుడు రాస అశోక్, అన్నం మల్లేశ్, సొడ మల్లేశ్, సురేశ్, కిరణ్, దుర్కి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

దండేపల్లి, జూలై 3 : సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎంపీపీ గడ్డం శ్రీని వాస్ అన్నారు. ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం దండేపల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వ్యవ సాయ, పశుసంవర్ధక, విద్య, వైద్యం, వివిధ శాఖల అధికా రులు తమ నివేదిక చదివి వినిపించారు. ప్రజా సమస్యల పరి ష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులు ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషిచేయాలన్నారు. 14 మంది ఎంపీటీసీలకు నలుగురే (చుంచు మల్లవ్వ, బోడ అమృతాబాయి, ముత్తె రాజన్న, కొంగల నవీన్) హాజరయ్యారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చంద్, ఎంపీపీ గడ్డం శ్రీని వాస్, జడ్పీటీసీ గడ్డం నాగారాణి, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ సురేశ్, వివిధ శాఖల అధి కారులు పాల్గొన్నారు.

జేడీగా అదనపు బాధ్యతలు

హాజీపూర్, జూలై 3 : పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహి స్తున్న డాక్టర్ శంకర్ జిల్లా జాయింట్ డైరెక్టర్ (జేడీ)గా బుధ వారం అదనపు బాధ్యతలు చేపట్టారు. జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడి యారం శ్రీహరి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, జిల్లా సంయుక్త కార్యదర్శి సునీత, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

దండేపల్లి, జూలై 3 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అంద జేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు గోపతి రాజయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవో ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రవిగౌడ్, శ్రీనివాస్, మల్లవ్వ, లక్ష్మీనారాయణ, బోడ అమృత, నర్సింగ్, సురేశ్, వెంకటేశ్వర్లు, డాంక లక్ష్మణ్, సురేందర్ ఉన్నారు.

మహిళాభవన్‌కు స్థలం కేటాయించాలి

జైపూర్, జూలై 3 : జైపూర్ మండలకేంద్రంలో మహిళా భవ న్‌కు స్థలం కేటాయించాలని స్వయం సహాయక సంఘాల మహిళలు బుధవారం తహసీల్దార్ వనజారెడ్డికి వినతిపత్రం అందించారు. జైపూర్‌లో స్థలం కేటాయించకపోడంతో నిర్మా ణం నిలిచిపోయినట్లు పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం

కాగజ్‌నగర్, జూలై 3: కాగజ్‌నగర్ మండలంలోని గజ్జి గ్రామానికి చెందిన తల్లి తల్లి అనీత, కూతుర్లు లక్ష్మీ, రమ్య, ఐశ్వర్యలు కుటుంబా కలహాల కారణంగా ఆత్మహత్య యత్నం చేసిన విషయం తెలిసిందే. ప్రైవేటు దవాఖనలో చికిత్స పొందుతూ బుధవారం తల్లి అనీత, కూతురు రమ్య మృతి చెం దారు. కుటుంబా పరిస్థితులు బాగలేకపోవడంతో విషయం తెలుసుకున్నా ఈస్గం ఎస్ఐ రామన్‌కుమార్ బుధవారం అనీత కూతురు రవళికు రూ.5000 ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. దీంతో గ్రామస్తులు, పోలీసులు అధికారులు ఎస్ఐకు అభినందించారు.

కేసునమోదు

కాగజ్‌నగర్, జూలై 3: కాగజ్‌నగర్ పట్టనంలోని నౌగాంబస్తీలో మహమ్మద్ ఆప్రోజ్ ఆన్‌లైన్ మట్కా ఆడుతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ అంజయ్య బుధవారం తెలిపారు. అతని వద్ద రూ.1800 స్వాధీన పరుచకొని కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

6న ఫుట్ బాల్ జట్టు ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్ టౌన్, జూలై 3 : జిల్లా కేంద్రంలోని గిరిజన బాలి కల గురుకుల మైదానంలో ఈ నెల 6న సబ్ జూనియర్ బాలి కల ఫుట్ బాల్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిన్నిటి రఘునాథ్ రెడ్డి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం10 గంటలకు ఈ ఎంపిక పోటీలు ప్రారంభం అవుతాయని అన్నారు. వివరా లకు సప్పిడి రవి ఫుట్ బాల్ కోచ్(99857 88989)ను సంప్ర దించాలన్నారు.

గుట్కా పట్టివేత

కెరమెరి, జూలై 3 : మండలంలోని సుర్దాపూర్‌కు చెందిన ఓ దుకాణంలో నిలువ ఉన్న గుట్కా ప్యాకేట్‌లను కెరమెరి ఎస్ ఐ గుంపుల విజయ్ పట్టుకున్నారు. మంగళవారం రాత్రి విశ్వాసనీయ సమాచారం మేరకు సుర్దాపూర్ గ్రామానికి చెం దిన ఆదే తిరుపతి అనే వ్యక్తి ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకేట్‌లను అమ్ముతున్నాడని తెలిసిందన్నారు. వెంటనే అక్క డికి వెళ్లి దుకాణం తనిఖీ చేయగా రూ. 200ల విలువ గల నిషేధిత గుట్కాను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

పంట వివరాలు నమోదు చేయాలి

కెరమెరి, జూలై 3 : మండలంలోని ప్రతి రైతు తాము పండిస్తున్న పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని ఏఈవో వెంకటేశ్ అన్నారు. బుధవారం మండలంలోని మోడి గ్రామంలోని చేన్లలో పర్యటించి పంటల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

మహిళల రక్షణ కోసమే షీ టీంలు

రెబ్బెన, జూలై 3 : మహిళల రక్షణ కోసమే షీ టీంలు పని చేస్తున్నాయని ఆసిఫాబాద్ షీ టీం ఇన్‌చార్జి ఎస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఐపిఎస్ అదేశాల మేరకు షీ టీం సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయరాణి, హెడ్ కానిస్టేబుల్ హన్మంతు ఉన్నారు.

నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

రెబ్బెన, జూలై 3 : అటవీ శాఖకు సంబంధించిన ప్లాంటేషన్‌లు మరియు నర్సరీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ సూచించారు. రెబ్బెన రేంజ్ పరిధిలోని తక్కలపల్లి సెక్షన్ ధర్మారం బీట్ ప్లాంటేషన్, గోలేటి సెక్షన్ అమీన్‌గూడ బీట్ ప్లాంటేషన్, రెబ్బెన నర్సరీలను బుధవారం పరిశీలించిన అనంతరం పలు సలహాలు, సూచనలు చేశారు.

జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలి

నస్పూర్, జూలై 3 : అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమాముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లం పల్లి ఆర్డీవోలు రాములు, హరికృష్ణ, ప్రత్యేక ఉప పాలన అధికారి చంద్రకళతో కలిసి అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వివిధ శాఖల పరిధిలో కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న దావాల విషయంలో తీసుకునే చర్యలను వేగవంతం చేయాలని, త్వరగా పరిష్కారానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, రిపోర్టు సమర్పించే సమయంలో ఎలాంటి ఒత్తిడులకు లోను కాకుండా సమగ్ర విచారణ జరిపి వాస్తవ నివేదికను అందించాలన్నారు. బుధవారంతో ఎంపీపీల పదవీ కాలం పూర్తయినందున జిల్లాలలోని 16మండలాలకు ప్రత్యేక అధికారు లను నియమించడం జరిగిందని, కేటాయించిన మండలాలను సంద ర్శించి అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై వారాంతపు నివేదికలు సమ ర్పించాలన్నారు. జిల్లా అధికారులు తమ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వారి స్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పుస్తకాలను ఆవిష్కరించిన కలెక్టర్

నస్పూర్, జూలై 3 : విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో పఠన నైపు ణ్యాలు పెంపొందించడం కొరకు డీకోడబుల్ టెక్స్ట్ ఉపయోగతాయని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ చాంబర్‌లో రూం టూ రీడ్ ఇండియా ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన డికోడబుల్ టెక్స్ట్ (విసంకేత పాఠ్యపుస్తకాలు) వికాసం 1, 2 పుస్తకాలను డీఈవో యాద య్య, ఎఎంవో సత్యనారాయణమూర్తి, రూంటూరీడ్ సంస్థ రాష్ట్ర మేనేజర్‌నరసింహాచారితో కలిసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ డికోడబుల్ టెక్స్ట్ ద్వారా 1, 2 తరగతుల పిల్లలు అక్షరాలు, గుణింతాలు, ఒత్తులతో పదాలు, వ్యాఖ్యలు చేయడం చేయడం నేర్చుకుంటారని, పిల్లల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేలా రూంటూరీడ్ ఇండియా సంస్థ పుస్తకాలను రూపొందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ సమన్వయకర్త శ్రీనివాస్, రూంటూరీడ్ రాష్ట్ర ప్రతినిధి ప్రవీణ్, ప్రాజెక్టు అధికారి నితిన్, జిల్లా సమన్వయకర్త మధు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం

మందమర్రి రూరల్, జూలై 3 : మండలంలోని ఆదిలోపేట్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు అభినందనీయమని జడ్పీ వైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జడ్పీటీసీ వేల్పుల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని బుధవారం ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్, కో-ఆప్షన్ నజీరొద్దీన్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో రాజేశ్వర్, ఈద లింగయ్య, మాజీ సర్పంచులు, దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి

తాండూర్, జూలై 3 : మండలం